క్లుప్తంగా

పతంగుల పోటీలు



బహుమతులు అందిస్తున్న భాస్కర్

టేక్మాల్(మెదక్): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం టేక్మాల్‌లో మంగళవారం యువకులకు విద్యార్థులకు సర్పంచ్ సుప్రజ, నవ్యభారతి యువజన సంఘం ఆధ్వర్యంలో పతంగుల పోటీలను నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి నవ్య భారతీయ యువజన సంఘం అధ్యక్షుడు నాయికోటి భాస్కర్ బహుమతులను అందజేశారు. యువకులు సాయిబాబా, జయవర్ధన్, బాలు, రాజు, ప్రసాద్, మహేశ్, నాగరాజు, విష్ణు యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాగృతి క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

పెద్దశంకరంపేట(మెదక్): జాగృతి వారపత్రిక సంచిక నూతన క్యాలెండర్‌ను ఎంపీపీ జంగం శ్రీనివాస్ మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక సరస్వతీ శిశుమందిర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రింట్ చేసిన జాగృతి అయోధ్య శ్రీరాముడి పట్టాభిషేక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వీటిని ప్రజాప్రతినిధులకు, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కార్యవాహ వనముల ఓంకార్‌లకు అందజేసి సంక్రాంతి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, ప్రధానాచార్యులు వీరప్ప, శిశుమందిర్ ప్రభంధకారిణి సభ్యులు జంగం రాఘవులు, క్రాంతీలాల్, పున్నయ్య, రాజేశ్వరి, కిషన్‌రావు, ఆర్‌ఎస్‌ఎస్ బాధ్యులు సీతారం, సతీష్‌గౌడ్, రవివర్మ, సర్వేశ్వర్, శేఖర్, మధు, విశ్వేశ్వర్, సంతోష్, శ్రీకాంత్, శ్రావణ్ తదితరులున్నారు.

ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు అందిస్తున్న సర్పంచ్

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గూడూర్ గ్రామంలో సర్పంచ్ స్వరాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు సర్పంచ్ బహుమతులు అందజేశారు.

పరామర్శ



యాదగిరిని పరామర్శిస్తున్న రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో ఇటీవల మృతి చెందిన చంచు లక్ష్మి కుటుంబీకులను మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు మంగళవారం పరామర్శించారు. అనంతరం పార్టీ నాయకులతో మాట్లాడి మండలంలోని గ్రామాల బీజేపీ కార్యకర్తల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు భూపాల్, బీజేపీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, సంతోష్‌రెడ్డి, నర్సింలు, భిక్షపతి, సాయిబాబా, మాజీ ప్రజా ప్రతినిధులు పాండు, బాలచందర్, రఘువీర్‌రావు, పలు గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీనగర్ పుట్టిన రోజు వేడుకలు



కేక్ కట్ చేస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

పాపన్నపేట(మెదక్): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం లక్ష్మీనగర్ గ్రామ 76వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. 1948 నుంచి గ్రామ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా పంచాయతీ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటలు, ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ ఏడుకొండలు, ఎంపీటీసీ నాగదుర్గ, గ్రామ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు ప్రసాద్, అధ్యక్షుడు ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

జిల్లా వ్యాప్తంగా సోమవారం సంక్రాంతి సంబరాలను ఆనందంగా జరుపుకొన్నారు. మహిళలు ఉదయాన్నే వాకిట్లో రంగురంగుల ముగ్గులు వేశారు. ముగ్గుల్లో గొబ్బెమ్మలను పెట్టారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో గంగిరెద్దులకు, ఆవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిండివంటలను తయారుచేసి దేవుడికి నైవేద్యంగా సమర్పించుకున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఉత్సాహంగా గాలిపటాలు ఎగురవేశారు.



మనోహరాబాద్(తూప్రాన్): దండుపల్లిలో ముగ్గుల పోటీల్లో మహిళలు



చిన్నశంకరంపేట(మెదక్): గవ్వలపల్లిలో..



కౌడిపల్లి(నర్సాపూర్): ముగ్గు వేస్తున్న చిన్నారి



రామాయంపేట(మెదక్): అయోధ్య రామాలయ ముగ్గు వేస్తున్న బీజేపీ నాయకురాలు అశ్విని



మెదక్: చిన్నశంకరంపేట జంగరాయిలో ..



చిలప్‌చెడ్(నర్సాపూర్): జగ్గంపేటలో ..



నర్సాపూర్ రూరల్: నర్సాపూర్‌లో ..



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో..



శివ్వంపేటలో పతంగుల ఎగురవేత

దగ్ధమైన ఈతచెట్ల పరిశీలన

రామాయంపేట(మెదక్): పట్టణంలోని శివారులో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు ఎనిమిది ఎకరాల మేర ఈతచెట్లు దగ్ధమయ్యాయి. గౌడ సంఘం ప్రతినిధులు 15 ఎకరాల్లో చెట్లను పెంచుతుండగా, ప్రమాదంలో ఎనిమిది ఎకరాల మేర చెట్లు దగ్ధమైనట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఫైర్ ఇంజన్ మంటలను అదుపులోకి తీసుకరాగా, అప్పటికే చాలా వరకు చెట్లు దగ్ధమయ్యాయి. ఈ మేరకు ఎక్సైజ్ సీఐ జయసుధ సంఘటనాస్థలిలో పంచనామా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. ఈసంఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి, కఠినచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శ్రీనివాస్‌గౌడ్, ఈశ్వర్‌గౌడ్, మధునాల స్వామిగౌడ్ ఉన్నారు.



దగ్ధమైన చెట్లను పరిశీలిస్తున్న ఎక్సైజ్ సీఐ జయసుధ

రహదారులపై కేజ్‌వీల్ నడిపితే సీజ్ చేస్తాం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని గ్రామాల్లోని రహదారిపై కేజ్‌వీల్ నడిపితే సీజ్ చేస్తామని ఎస్ఐ నారాయణ గౌడ్ హెచ్చరించారు. సోమవారం 'సాక్షి' పత్రికలో కేజ్‌వీల్‌తో రోడ్లు ఛిద్రం వార్తకు స్పందించిన పోలీసులు కేజ్‌వీల్ వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఎవరైనా ట్రాక్టర్‌కు కేజ్‌వీల్ బిగించుకొని తారు రోడ్లపై నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ట్రాక్టర్‌ని సీజ్ చేస్తామని హెచ్చరించారు.

సాక్షి ఏఫెక్ట్

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



నర్సాపూర్ రూరల్: కిసాన్ యోజన పరికరాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు



వెల్దుర్తి(తూప్రాన్): ఎం.జలాల్‌పూర్‌లో క్యాలెండర్లతో గ్రామస్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా లింగోజిగూడ, అల్లీపూర్ తదితర గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంకల్ప యాత్ర మండల ఇన్‌చార్జి అశోక్, వివిధ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

నర్సాపూర్ రూరల్: మండలంలోని రుస్తుంపేటలో వికాసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ భాస్కర్ రాజు, బీజేపీ మండలాధ్యక్షుడు నీలి నగేశ్, బూత్ అధ్యక్షుడు వెంకటేష్, శక్తి కేంద్రం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ లతకృష్ణ అన్నారు. మంగళవారం ఎం.జలాల్‌పూర్ గ్రామపంచాయతీ వద్ద వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

క్రీడలతోనే శారీరక, మానసిక దృఢత్వం



క్రీడాకారులకు అభినందనలు తెలుపుతున్న ఎంపీపీ వినోదరెడ్డి



నర్సాపూర్ రూరల్: బహుమతులతో క్రీడాకారులు



రేగోడ్(మెదక్): మండల కేంద్రంలో..



టేక్మాల్(మెదక్): కాదులూర్‌లో..



కొల్చారం(నర్సాపూర్): సంగాయిపేటలో..

చిలప్‌చెడ్(నర్సాపూర్): క్రీడలు ఆడడంతోనే శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని ఎంపీపీ వినోదరెడ్డి అన్నారు. మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో సోమవారం ఆమె, సర్పంచ్ లక్ష్మిరెడ్డి, ఉప సర్పంచ్ హన్మంత్‌తో వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లో సోమవారం తన తండ్రి స్వర్గీయ మాజీ సర్పంచ్ నర్సింలు స్మారకార్థం ఆయన చిత్ర పటానికి నివాళులర్పించి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు చక్రపాణి, కో ఆప్షన్ సభ్యుడు చోటుమియా, పార్టీ గ్రామ అధ్యక్షుడు శంకరప్ప, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్యాంరావ్ కులకర్ణి, మాజీ సర్పంచ్ విజయభాస్కర్, ప్రకాశం, శివకుమార్, రామాగౌడ్, ఫాజిల్, లింగం పాల్గొన్నారు.

నర్సాపూర్ రూరల్: మండల పరిధిలోని చిప్పల్‌తుర్తిలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. గెలుపొందిన జట్లకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. సర్పంచ్ శ్యామల , శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, సురేశ్‌గౌడ్, భాస్కర్‌చారి పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సంగాయిపేట గ్రామంలో గ్రామ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు ఎంపీపీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి బహుమతులను అందజేశారు. అలాగే పైతర గ్రామంలోనూ క్రికెట్ పోటీలు నిర్వహించారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని కాదులూర్ గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో శ్రీనివాస్ జట్టు గెలుపొందింది. విజేతలకు నిర్వాహకులు నగదుతో పాటు బహుమతులను అందించారు. ఇందులో రాజేందర్, మల్లేశం, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, వంశీ, హరికృష్ణ, శ్రీనివాస్, సురేశ్, వెంకట్,యాదయ్య, నరేశ్‌చారి, రవి, శ్రీను, రాజనర్సింలు తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు



కొల్చారం(నర్సాపూర్): వెంకటాపూర్‌లో అక్షింతల ఊరేగింపు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో అయోధ్య అక్షంతలకు వేంకటేశ్వరుడి ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంబాజితండాలో అక్షింతల పంపిణీ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కంచన్‌పల్లి అంబాజీ తండాలో మంగళవారం అయోధ్య శ్రీరామ మందిరం అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు చేసి ఇంటింటికీ అందజేశారు.



కౌడిపల్లి(నర్సాపూర్): అంబాజీతండాలో అక్షింతల పంపిణీ

బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నర్సాపూర్ రూరల్: మండల పరిధిలోని గొల్లపల్లిలో వెలిసిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆలయ ఫౌండర్ మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మంగళవారం ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈనెల 23 నుంచి 26 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రతీరోజు సాంస్కతిక కార్యక్రమాలతో పాటు ఒగ్గు కథలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఏర్పాటు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలో హనుమాన్ సేవ సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటస్వామి గౌడ్, ఉపాధ్యక్షులుగా రాజశేఖర్, నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గజవెల్లి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా అరుణ్, కోశాధికారిగా పాపగౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్, చంద్రంగౌడ్, గజవెల్లి లక్ష్మీనర్సింలు, స్వామి యాదవ్, శ్రీనివాస్, రాజేశ్వర్, వెంకటేశం పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రతీ ఒక్కరూ తప్పకుండా రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని ఎస్ఐ బాలరాజు అన్నారు. మంగళవారం మండలంలోని జంబికుంట శివారులో 35వ జాతీయ రహదారి భద్రత ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. జాతీయ రహదారిపై భద్రత చర్యలు చేపట్టామని, ప్రయాణికులు అతివేగంగా వెళ్లి ప్రమాదాల బారిన పడొద్దని తెలిపారు. రీజినల్ ఇంజనీర్ మహ్మద్ రహెమ్సాన్, ఐఎంఎస్ మేనేజర్ ఖాజా మోయినుద్దిన్, సేఫ్టీ మేనేజర్ బాలరాజు, హైవే మేనేజర్ ప్రశాంత్, హెచ్ఆర్ నర్సింహారావు, పీఆర్ఓ శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక నోములు



పూజలు చేస్తున్న మహిళలు

తూప్రాన్: పట్టణంలోని గీతా మందిరంలో ఆర్యవైశ్య మహిళలు సోమవారం శివపార్వతుల కల్యాణ నోములు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో నోములు, శివపార్వతుల కల్యాణం నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

◆ ట్రాక్టర్ కిందపడి యువకుడు మృతి

హవేళీఘణాపూర్(మెదక్): ట్రాక్టర్ ట్రాలీ కిందపడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఔరంగాబాద్ శివారులో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మహేశ్(23) మెదక్ నుంచి ఇంటికి తిరిగి వెళ్తుండగా ప్రమాదవశాత్తు వెనుక నుంచి ట్రాక్టర్‌ను ఢీ కొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ ..

మండల పరిధిలోని ఔరంగాబాద్ తండాకు చెందిన నెనావత్ లక్యా(48) సోమవారం సాయంత్రం హవేళీఘణాపూర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు ఔరంగాబాద్ శివారులోని మలుపు వద్ద కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతన్ని మెదక్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

◆ 5 క్వింటాళ్ల చేపలు మృతి

చేగుంట(తూప్రాన్): చేపలను చంపానికి గుర్తు తెలియని వ్యక్తులు కుంటలో గడ్డిమందును కలిపిన సంఘటన మండలంలోని ఉల్లితిమ్మాయిపల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తులు మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు సత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని వడ్లోని కుంటలో వర్షాకాలంలో విత్తనం చేప పిల్లలను వేశారు. ఈ క్రమంలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు పొలంలో గడ్డి నివారణకు వాడే రసాయనం కుంటలో కలిపారు. దీంతో కుంటలోని చేపలన్నీ మృతి చెంది నీటిపై తేలాయి. గమనించిన మత్స్య సహకార సంఘం నాయకులు పోలీసులతో పాటు మత్స్యశాఖ అధికారులకు సమాచారం అందించారు. కుంటలో దాదాపు 5 క్వింటాళ్ల చేపలు మృతి చెంది ఉంటాయని గ్రామస్తులు అంచనా వేశారు. గ్రామ మత్స్య సహకార సంఘం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరీశ్ తెలిపారు.

◆ ఉచిత వైద్య శిబిరం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని రుద్రారం గ్రామంలో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంచాల లక్ష్మణ్, చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు డీలర్ నరసింహులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

◆ ఆలయాల్లో చోరీ చేస్తున్న దొంగ అరెస్ట్



పాపన్నపేట(మెదక్): దేవాలయాల్లో చోరికి పాల్పడుతున్న దొంగను అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు మెదక్ డీఎస్పీ ఫణిధర్ తెలిపారు. పాపన్నపేటలో దొంగను విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టేక్మాల్ మండలం ఎల్లంపల్లికి చెందిన వడ్డె దుర్గేశ్ మూడు నెలల నుంచి వివిధ దేవాలయాల్లో వస్తువులు దొంగిలిస్తూ వాటిని అమ్ముకుంటున్నాడు. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా.. కొల్చారం చిన్నఘనపూర్‌లోని ఎల్లమ్మ గుడి, పాపన్నపేట నార్సింగి పరిధిలోని దారిదేవుని గుడిలో తానే దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. ఈ మేరకు అతని వద్ద నుంచి సీసీ కెమెరాలు, డీవీఆర్ బాక్స్, సౌండ్ బాక్స్‌లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, కొల్చారం ఎస్ఐ గౌస్, ఏఎస్ఐ గాలయ్య, కానిస్టేబుళ్లు దుర్గాప్రసాద్, బస్వరాజ్‌లను డీఎస్పీ అభినందించారు

◆ వేర్వేరు సంఘటనలో ఐదుగురు మృతి

రామాయంపేట(మెదక్): మండలంలో వేర్వేరు సంఘటనల్లో ఐదుగురు మృతి చెందారు. వివరాల్లోకి వెలితే.. పట్టణానికి చెందిన మహమ్మద్ సిద్ధిఖ్ (52) సోమవారం ఇంట్లో నుంచి వెళ్లిపోయి మల్లె చెరువు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. లక్ష్మాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు మహేశ్ (32) మెదక్ నుంచి బైక్‌పై రామాయంపేటకు వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దంతేపల్లి గ్రామానికి చెందిన నారాయణ (54) అనారోగ్యంతో మృతిచెందగా, మండలంలోని కిషన్ తండాకు చెందిన మూడావత్ రమేశ్ (42), ఆర్‌వెంకటాపూర్‌కు చెందిన శర్వాగౌడ్ (50) గుండెపోటుతో మృతిచెందారు.

◆ సెంట్రింగ్ డబ్బాల చోరీ

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో పని జరిగే చోటు నుంచి సెంట్రింగ్ డబ్బాలు చోరీ అయ్యాయి. మంగళవారం కౌడిపల్లి ఎస్ఐ శివప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కౌడిపల్లి గ్రామానికి చెందిన రెడ్డి రమేశ్ సెంట్రింగ్ మేస్త్రీ. కాగా ఇంటి నిర్మాణం కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉంచిన 80 సెంట్రింగ్ డబ్బాలు కనిపించడంలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.